# బువ్వా!

- ఉప్పల నరశింహం -




అయిలయ్య చెలువు కట్టమీద నడుస్తున్నాడు.

ఆడ కూలీలు ప్రొద్దంతా ఎండకు ఎండి, వానకు తడిసి, నడుములన్నీ విరగంగ, వొంచిన నడుము ఎత్తకుండా వరిచేల కలుపు తీసి, తీసి పని అయిపోగానే వడివడిగా ఇండ్లకు చేతుతున్నారు. అయిలయ్యను ఆడ కూలీలు దాటవేసి బిర బిరా నడుస్తున్నారు.

కొంతమంది స్త్రీల కాళ్ళకు బురద అలాగే వుంది— చేతులకు మట్టి వుంది. చీర చెంగులకు కొం గులకు బురద మరకలున్నాయి. వయసు వ..న వాళ్ళు పొలంలో నడుముకు కట్టు కు.. కొంగు అలాగేవుంది. పైటకొంగు తే. పోవడంతో ఎండిన ఎదరొమ్ములు పొట్టకు అ.. ుకుపోయి కనిపిస్తున్నాయి. పొట్ట లోపలికి పొ ..ువుంది. ముడతలు పడ్డది. ముందు నడు స్త్ర.. యువతులతో సమానంగా నడవాలని కొం తమంతి ముసలివాళ్ళు తాపత్రయపడుతూ వే..గా నడుస్తున్నారు రొప్పుతూ....

ముందు నడుస్తున్న యువతులు ఒకరిమీద ..కరు పడీ, పడీ నవ్వుతూవున్నారు. ఉదయం ..ంచి పొలంలో, జరిగిన సంఘటనలను పదే ..దే జ్ఞాపకం చేసుకుంటూ హాస్యాలాడు ..న్నారు. పెద్ద పాలేరు పై పొలంలో పాడిన ..ట దరువందుకుంది ఓ పెళ్ళికాని యువతి— ..గతా పెళ్ళికాని అమ్మాయిలు, ఆ మధ్యనే ..ళ్ళి అయిన అమ్మాయిలూ పాట అందు ..న్న అమ్మాయి చుట్టూమూగి నడుస్తు

న్నాతు.

ఎదురుగా బండివస్తుంటే అందరూ ప్రక్కకు తొలగడంతో బండి ఎడ్లు బెదిరి లంఘించుకున్నాయి — చెఱువుకట్ట వెడల్పు పడిపోయేంతనే వుంది.

అలా తృటి కాలంలో ఎడ్లు లఘించడంతో ప్రక్కకు తప్పుకున్న అమ్మాయిలు త్రుళ్ళిపడి, ప్రక్కకు పడబోయి ఒకరి సాయంతో ఒకరు గట్టిగా నిలదొక్కుకున్నారు.

చెఱువులో బట్టలు ఉతుక్కొని అప్పుడే గట్టెక్కుతున్న ఓ స్త్రీ గూడ భయపడి పడబోయింది. తిరిగి తానే తమాయించుకుంది.

అమ్మాయిల వెనక వస్తున్న ఓ ముసలామె బండి ఎడ్ల పరుగు జూసి

"ఓమ్మో!... ఎడ్లింట్ల పీనుగెళ్ళ....ఎట్ల వొస్తున్నయెమె....ఓయమ్మో మీదిమీది కొస్తున్న యేందే!....యెటు గొడ్తున్నవయ్యో బండాయన?..." అంది.

ముసలవాళ్ళు భయపడుతూ. తికమకపడి ప్రక్కకు తప్పుకున్నారు.

"ఏం గాదమ్మో, పొడువయ్. ఎడ్లు పొవయ్—భయపడకుండ్రి...." అని అన్నాడు బండి తోలుతున్న అతను.

ముసలాళ్ళను బండి దాటినాక గాని వారి గుండెలు స్థిమిత పడలేదు. అప్పుడైనా నాలుగు తిట్లు బండివాణ్ని, ఎడ్లను తిట్టినాక.

బండి అయిలయ్యను కూడా దాటిపోయింది.

ఊరు కనిపిస్తూవుంది. ఊరోవున్న మసీదు నాలుగు "కొమ్ములు" చెఱువు కట్టమీది నుంచి కనిపిస్తున్నాయి. చెట్ల గుబురు మధ్యన పెంకుటిండ్లు కనిపిస్తూవున్నాయి. కరెంటు తీగెలు, స్థంభాలు కనిపిస్తున్నాయి—పశులు ఊరివైపు పరుగుదీస్తున్నాయి—రామచిలకలు జంటలు చేరిపోతున్నాయి. చెఱువు మీదినుంచి చల్లని గాలివీస్తోంది—చెఱువు క్రింద పొలాలు పచ్చని ముసుగు కప్పుకున్నట్టుగా వున్నాయి—

వచ్చటి పొలాల మధ్యన తెల్లటి కొంగలు ఒంటి కాలిపై నిలబడ్డాయి. పొలాల మధ్య వున్న "బొందల్లో" నీళ్ళు నీలం రంగులో వున్నాయి. తామర ఆకులు పువ్వులు, పిల్లలూ వున్నాయి. గట్టున గడ్డి పువ్వులు, గరిక వుంది.

ఓ ముసలామె బొడ్డు వద్ద చెక్కుకున్న చెక్కుడు సంచి నడుస్తూనే తీసి ఆకు, సున్నం, కాసు, పోకలు, 'జర్ద' తీసి "ఆకు" వేసుకుని నములుతూ....

"ఈ ముండలకు ఏం బలుపొచ్చినా వొచ్చింది. ఓ యాళ్ళలేదు పాళ్ళలేదు- యెప్పుడు సూశినా "కెక్కర కెక్కర" నవ్వుకుంట తలిగింద్రు. పొద్దుగాల సంది సూస్తున్న ఒక్కటే నవ్వుడు—ఆళ్ళకుయేమి కన్పిస్తుందో యేమె యెవలన్నబరిబాతల బాగోత మాడుతుండ్రో యెమో?" అది ముందునడుస్తున్నఅమ్మాయిలనుద్దేశించి.

"యేమయిందే గట్ల నవ్వు తుండ్రు. ఆఁ...."

అని ఆ ముసలామె తిరిగి నిలదీసి అడిగినట్లు అడిగింది-

అందరి ముందూ, గట్టిగా బహిరంగంగా అన్నందుకు ఆ అమ్మాయిలు మరింతగా పడిపడి నవ్వుతున్నారు.

ముందు నుంచి సైకిల్‌పై ఆ వూరి పోలీసు పటేలు కొడుకు నరహరిరెడ్డి వస్తున్నాడు. అతణ్ణి చూసి అమ్మాయిలు నవ్వడం మానేసి గుంపుగా గాకుండా ఒకరి వెనక ఒకరు సర్దుకొని చెంగులు క్రింది కేసుకుని, కొంగులు సరిజేసుకుని, కళ్ళు, పళ్ళు కనిపించకుండా భయం భయంగా వొదిగొదిగి నడుస్తున్నారు.

నరహరిరెడ్డి ఓరగా అందర్ని చూస్తూ సైకిల్‌పై పోతున్నాడు.

ముసలి వాళ్ళు చప్పుడుగాకుండా మెల్లిగా పిల్లి నడకలతో నడుస్తున్నారు-

నరహరిరెడ్డిని చూడగానే అయిలయ్య భుజం మీది తువ్వాలుతీసి చేతిలోపట్టుకున్నాడు, క్రింది వరకున్న ధోవతి పైకి లాగాడు—చెఱువు గట్టు క్రిందికి ఒక అడుగులేసి నిలుచున్నాడు.

దీనంగా చూస్తున్న ఆ కళ్ళను, 'పబ్బతి పట్టి' నట్టు పట్టిన ఆ చేతులను, స్వల్పంగా వొణుకుతున్న ఆ శరీరాన్ని అసహ్యించుకున్నట్టు ఒక్కసారి చూసి నరహరిరెడ్డి ముందుకు కదిలిపోయాడు—

అయిలయ్య మనసు, తొలుకులన్ని క్రమేపి తగ్గి ప్రశాంతతకు చేరుకుంటున్న కొలనులో తిరిగి రాయి విసిరినట్టు తడబడి కొట్టుకుంది-గుండెల్లో రాయిపడ్డట్టు ఓ క్షణం పంచేంద్రియాలు పనిచేయడం మానివేశాయి. మనసులో చనలు పరి పరి విధాల పోయాయి. అనేక దిక్కుల నుంచి తన నెవరో తరుముకొస్తుంటే అందరి మధ్యన 'చిక్కి'పోయి వున్నట్టుగా బాధపడింది మనసు-తుమ్మ ముళ్ళతో బలంగా గుచ్చుతున్నట్టు భృకుటిని ముడిచాడు-కణతల్లో పల్లేరు కాయలతో వొత్తినట్టు కణతలు వొత్తుకున్నాడు-కళ్ళలో కుంకమ పురుగు కళ్ళున్నట్టు ఎర్ర జీరల తేజస్సు క్రమేపీ పెరుగసాగింది-మొఖం ముద్దలా అయింది—

నరహరిరెడ్డి వెళ్ళిన వైపు ఓసారి చూసి కట్ట మీది కొచ్చి నడక ప్రారంభించాడు అయిలయ్య-

ఆడ కూలీలు చెఱువు గట్టు వొంపులో కనుమరుగైయ్యారు-వాళ్ళ చప్పుడు మాత్రం వినిపిస్తూ వుంది.

పశువుల కాపరి కుర్రాడు పశువులను బూతులు తిడుతూ ఊరివైపు తోలుతున్నాడు. పశువులు లేపిన దుమ్ము అక్కడ నిండిపోయింది.

అయిలయ్య మనసు నిండా, మెదడు నిండా ఐదువందలరూపాయలు కావాలన్న ఆశనే నిండిపోయి వుంది. ఆ అయిదువందల రూపాయలు ఎలా తేవాలి? ఎక్కడ నుంచి తేవాలి? ఎవరిస్తారు? ఎలా ఇస్తారు? ఎవరు జమానత్ (పూచీ) వుంటారు? ఏ ఏ షరతులపై ఇస్తుంటారు? ఎలా? ఎలా??....ఒకవేళ ఎవ్వరూ ఇవ్వకుంటే ఏమి చెయ్యాలి? ఎలా జెయ్యాలి? ఏమి అమ్మాలి? అమ్మడానికి ఏమి వున్నాయి గుడిశెలో? ఏ వస్తువు అమ్మితే ఎంత డబ్బు వొస్తుంది? ఏది తాకట్టు పెడితే ఐదు వందల రూపాయలొస్తాయి? ఆ రూపాయలు కావాలంటే ఎన్ని వస్తువులు అమ్మాలి?....ఎవరి కాళ్ళు పట్టుకోవాలి? ఎవరి కడుపులో తల పెట్టాలి? ఎవరి గదవ (గడ్డం) పట్టుకోవాలి? ఎవర్ని అయ్యాప్ప అనాలి? ఎవర్నంటే ఎవరు ఆదుకుంటరు? అని ఆలోచిస్తూ వున్నాడు—

అలా ఆలోచించినప్పుడు, అయిలయ్య మనసులో రెండు బక్కెద్దులు మెదిలాయి. ఆ తర్వాత కూలిపోతున్న గుడిశె కనిపించింది. విరిగిపోయిన బండి సామాను కనిపించింది. ఊరికి దూరంగా గుట్టలల్లవున్న "గుడ్డెం" మసగ్గా కనిపించింది. ఆ తర్వాత భార్యకున్న ముక్కుపుడక.... వెండివడ్డాణం వెక్కిరించాయి. అవి తప్ప ఎంత ఆలోచించినా, మరేమి ఆయన దృష్టికి రాలేదు. తనకున్న రెండు రెక్కలు తప్ప.

బక్కెద్దులను అమ్మదామంటే వాటికని తెచ్చిన అప్పు అట్లాగే వుంది. గుడిశె వుంది. గుడిశె యెవడు కొంటాడు. ఈ వూర్లో.... విరిగిన బండి సామాను పొయ్యిలకు తప్ప బండికి పనికి రాకుంట అయినయ్, ఎండకు, వానకు- "గుడెం" వుందన్న మాటే.... భార్య ముక్కు పుడక, వెండి వడ్డాణం అమ్మితే రెండు వందలకన్నా యెక్కువరావు! "మిగతా మూడు వందలకు మల్లా యెత్తుకోల్లు-మోత్తుకోల్లు" అందుకని ఇవి యేవీ ఆమ్మొద్దని నిర్ణయించుకున్నాడు.

అమ్మకుంటే ఏంచేయాలి? ఎలాచేయాలి? ఎక్కడ నుంచి తీసుకరావాలి? "ఏడవుడ్తయ్ పైసల్?" "వారం రోజులలో ఐదు నూర్ల రూపాయలు పోలీసు పటేలు క్రిష్టారెడ్డికి ఎలా తీర్చాలి? ఎలా ఆ ఖైదు నుంచి, అపనిందలనుంచి, బదనామ్‌ల నుంచి తప్పించుకోవాలి? "క్రిష్టారెడ్డి పటేలు దగ్గరనుంచి జీతం ఎల్లి మరో పటేలు దగ్గర జీతముండేట్టు ఆయె లెక్క—" అని అనుకున్నాడు.

జీతానికి కుదరొద్దు అని నిర్ణయించుకున్నాకనే పొరుగూరులో వున్న "సడ్డకుడు" వీరయ్య ఏమైన సహాయం చేస్తాడెమోనని పోతే........

"నా దెగ్గర యెక్కడియి తమ్మి.... నేనే పుట్టేడు అప్పులల్ల మునిగివున్న-మిత్తి గట్ట లేకనే నానెత్తి మీది కొస్తుంది—ఇచ్చిన పైసలే తీర్చలేదని ఇచ్చెటోడు గూడా యెవ్వడు యియ్యకుంట అయింద్రు.... శెప్పుకుంటే సిగ్గుపోతది గాని తినె తండుకు బువ్వకే తక్లీబ్ అయితోంది తమ్మి....నువ్వు నమ్మతవో నమ్మవోగని, అగ్గి సేతుల పట్టుకోని శెప్పుతున్న-అగో పోరలకు జర మోస్తే పైసలు లేక మందు లేక, మాకు లేక మూలకు పంటుకున్నారు. సూడు....

ఒక్కణ్ణే యేడికల దేవాలి? యింతమం ని యెట్లనడపాలి? ఇయ్యాల రేపు యేది ॰ వ్వ వుందని....అయినా నీకెరుక లేంది యేమ ది తమ్మి దానుకునేతందుకు....నువ్ కొత్తోడిః" అనే సరికి అక్కడ కోద్దిసేపు వుండి ఆ ముచ్చట మాట్లాడి బయటపడ్డాడు.


అక్కడ నుంచి అ|ద్రాసు పల్లెకు పో ు అక్క అంతమ్మకు అడిగాడు. అడిగితే అ ్ర తన పరిస్థిని తలచుకుని కుమిలి కుమలి ఏ న తర్వాత

"....ఆ దేవుని గుళ్ళో మన్నువోతు - అని ిడి కూలిపోను-అనీ గుళ్ళో దీపం దూపం లేక ను దెబ్బ తలిగిన యేసుకే రాయి దలిగి ్ప కష్టాలున్నోడికే కష్టాలు పెడుతాడు - ు మీద కాలేసుకుని మోచెయ్యిదాక నె ్య కారంటే దివెటోళ్ళకు ఎసుంటి కష్టాలుపెట్టి ు, సూడు తమ్మి కాపిళికెడన్ని యి ు లేకుండ అయినయ్....సేర్ల మాసరకు ు ్న ఇత్తులు లేకుండ అయినయ్.... కుండ ్న కడిగేశి వట్టయినయి-బోర్లిచ్చిపెట్టిన-సు ్తా మంటే ఇంట్ల ఒక్క ఒడ్లిత్తు గూడ ు. మక్కలు పెంక మీద యేపించు కుందావ ంటే లేవు - శక జేస్తే యింత అంబలి తా ా మంటే తైదలు లేవు. ఉప్పులేదు, మిరప ు లేదు — 'దేవిచ్చా! చేతులిచ్చా!!' న్న ట్టుంది సంపారం - ఇడి కాడికి కడుగ ాకి నట్టయింది యవ్వారం - అక్కరకు ్క రాగి పైన గూడ వుత్తలేదు, పోరలకు బట్ట ల్లేక, చాతల్ లేక, మాకు కట్టుకోన లేక, యిజ్జత్‌కు తిరుగుతున్నం - యిజ్జత్‌కే ాటు పడినట్టుందిగాని బతికిన దాంట్ల యేమి ుబం లేదు తమ్మి... నాకు బతే యాష్టొస్తుం ఈ సంసారం జెయ్యలేక...."

మీబావ బాగున్నప్పుడు అప్పుయి ్నా తీరుస్తడన్న బరోసాతోటి షావుకార్లు, కొ ట్లు కాపులు నాలుగడిగితే పదిచ్చేటోళ్ళు పైస అడిగితే ఫలం ఇచ్చేటోళ్ళు - నాల్గు జులు యెనక, ముందు అయినా ఆగేటోళ్లు సుం టిది ఇప్పుడు బావపేరు శెప్పితేనే " తల వుండురా!" అన్నకాడికి వొచ్చింది. తాగి, తాగి, తాగి పెయ్యంత నష్టం జేసుక ు - జువ్వ ఆడి, ఆడి, యింట్ల వున్న న్ని అమ్మేశిండు. పెయ్యి మీద పుస్తె ుంట జేశిండు — పోరలబతుకు. నా బతుక ఆగం జేశిండు .... ఊర్లె శెయ్యిసాపి నీ డిగితే నీళ్ళు గూడా పుట్టకుంట జేశిండు .. యిగ నేనేమిజేతు నువ్వేజెప్పు తమ్మి .... " ు తల పట్టుకుంది.

'అయిలయ్య మనసులో గుడ్డిగా ెలుగు తున్న దీపం టపీమని ఆరిపోయింది. మ ంతా చీకటి పడకుండా ఆరిపోయిన దీ ునుంచి వచ్చే సన్నటిపొగలా బాధ, నిస్సహా ుంతో-ఉ|క్రోషం చోటుచేసుకున్నాయి. నర ్లో ఓ క్షణం రక్త|ప్రసరణ నిలచిపోయినట్టని ుచింది.

మారుమాట్లాడకుండా, మంచినీళు తాగ




కుండా." మంచిది పోయొస్త "అని చెప్పి భుజం మీద తువ్వాలు వేసుకుని నేరుగా గుడిశె కొస్తు న్నాడు ....

మనసు మనసులో లేదు .... చూపు ఎదుటి బాట మీద లేదు .... మెదడునిండా ఐదు ందల రూపాయలు ఎలా? ఎలా?? అన్న సమస్య తప్ప మరొకటి లేదు.

"బతుకంతా యెట్టి బతుకయిపోరి .... ఓ మంచి తిండితిన్నది లేకపోయే, ఓ మం ి బట్ట గట్టిందిలేకపోయే,అయినోళ్ళతోటిసోపతి ేసింది. లేకపోయే .... వుందామంటే ఇంతమం ుగుడిశె లేకపాయె, పందామంటె యింత ెపచ్చగ తావులేకపోయే సంటిపోరలకు యింతమంచి గంజిపోసినట్లులేకపాయె .... యెల్ల క ంగిదే నాయే .... జీతం కేలి యేదైన కూలి ి జేసు కుందామంటే యెన్నడు పటేలు పప్పుల కేలి బయట పడకనీయకవాయే.... పిక్క ెనిగె పట్టిపట్టు పట్టిండు - రోమాలకు 'ుడుదు' పట్టినట్టు పట్టిండు - నడుముకు కందిరీ గరిశి నట్టు కరిశిండు -

కరిత్తె కరిసిండు. పడితేపట్టిండు - మన 'నశిబ' లనే గట్లుంది. యెవల్ని ుమంటె ఏమొస్తది! మన మొఖంబాగల ె అద్దం పగలగొట్టినట్టు ఎందుకు? మనకెళ్ళ వాని దగ్గరకి పోయినం, పోయినప్పుడు నాలుగు అన్నాపడాలే, నాలుగు తీట్టినా పడాలే, ఎనక ముందు లేవోళ్ళను యెవలిజోలికీపోన ్డ అను కుంటె ఆఖరికి కరెంటు 'కొటీడు' ల ి సగం సంచి ఆముదాలు పోయినయని ద ంగతనం బెట్టె-తియ్యలేదని ఎంత జెప్పినా వినక ాయె.... అవ్వతోడు, అయ్యతోడు అన్నా విన పోయే, దేవునిమీద పవాణం జేస్తనని జెప్పిన - పోశమ్మ బండారు పట్టుకొని బాసజేస్తనంటి, కడిబట్టల తోటి అనుమంతుని గుళ్ళోకు జొ్తనంటి - పిల్లల పట్టుకొని యే పవాణం జెం్యమన్న జేస్తనంటి — అయినా యినక "న వ్వే చేసి నవు, యింకెవరొస్తరు బాయిమీది, దొంగ లంజకొడుకా" అనవట్టే ... మనస కష్టమని

పిచ్చే - తియ్యంది తీసినవంటే ఎంతదుక్కం వొస్తది? యిగ మనసు యిరిగిపోయింది. యెవరెంత శెప్పిన యినక జీతంలకేలి ఎల్త నని మొండికేస్తి—అప్పుడు పటేలు, యేమన్నా యినట్టు వూకున్నా....రెండు రోజులయినంక ఆముదాలసంచి పటేలు కొడుకు నరహరిరెడ్డే కోమటాయనకు కొలిశిండని తెల్సింది. ఆ సం గతి నా కెరుకగాకుండ జూసిండ్రు .... అయినా ఎల్లిపోతానని మొండికెగబడ్డ - అపుడు అప్పు గట్టి పొమ్మనవట్టె - అప్పుగట్టుమంటే యేడి కేలి తెచ్చికట్టుదు అప్పుడిది అప్పుడు — వారం, పదిరోజులు గడువియ్యమంటే ఎగిరిండు, దుం కిండు, కొట్టవచ్చిండు - ఆఖర్కి గౌండ్ల బాలయ్య కాళ్లు కడుపులు మొక్కి ఐదునూర్ల అప్పు, అదీ బువ్వకోసం. పోరి పెద్దమనిషైన ప్పుడు జేశింది. ఆ అప్పుకు జమానత్ యిప్పిస్తే గప్పుడు ఒప్పుకున్నడు పటేలు— గప్పుడు జె|ర నా పాణం నిమ్మలమయింది - కడుపునిండా నీళ్ళు తాగినట్టయింది. యిగ యెక్కడన్న తిరుగొచ్చు యన్న .ధైర్యం వొచ్చింది.

యిగ జీతంలకేలి యెల్లిన తెల్లారినుంచి ఐదునూర్ల కోసం యెంతతిరిగినా పుట్టకపోయే ఇయ్యాళ గుడ్డుకుని దగ్గరికి బోతే గట్లనే, అక్కడదగ్గరికి బోతే అట్లనే .... ఎట్లాగైనే పటే లుకు వారంలోపల పైసలు కట్టాలె ...."

అని స్వగతంలో గతాన్ని నెమరేసుకుంటూ వూరు చేరుతున్నాడు.

రేపు పట్నంబోయి శిన్నమ్మ కొడుకు కొమురయ్యని 'ఇసారిద్దా' మని నిశ్చయించు కున్నాడు.

కల్లుదుకాణం |ప్రక్క పిల్లబాట వెంటవెళు తుంటే.

"ఓ అయిలయ్య బావా! ఇటు రా!" అన్న పిలుపు వినిపించింది.

కల్లు దుకాణంలోకి చూస్తే మొగలయ్య చెయ్యితో రమ్మని సైగ జేస్తున్నాడు.

కల్లు దుకాణంలో అప్పుడే పెట్రోమాక్స్ ముట్టించి కల్లుకుండ దగ్గరగా పెట్టారు,

ఆ వెలుతురు ఆ గుడిశె నిండా పరచుకుంది. తాగిన వాళ్ళ కోలాహలం ఎక్కువగానే వుంది-మాట్లాడుకుంటూ త్రాగుతున్నారు – ఒకరిద్దరూ గట్టిగా అరచినట్టు మాట్లాడుకుంటున్నారు. ఇద్దరు ముగ్గురు ఆడవాళ్లు ఓ మూలకు ముచ్చట పెట్టుకుంటూ త్రాగుతున్నారు - కల్లు అందించే కుర్రాడు అటు, ఇటు సందడిగా తిరుగుతున్నాడు మురుకులు, శెనిగెలు, పాపడాలు, కోడి గుడ్లు బుడాలు అమ్మే ఇద్దరు స్త్రీలు కూర్చుని అమ్ముతున్నారు - గద్దెమీద కూర్చున్న గౌడు ట్రాన్సిస్టర్‌లో వార్తలొస్తున్నాయి–పెట్రోమాక్స్ చప్పుడు గూడా గుడిశె బయటవంకూ వినిపిస్తూవుంది.

అయిలయ్య కల్లు దుకాణంలోకి పోవడానికి తటపటాయించాడు - మొగిలయ్య అది గమనించి,

"ఇంతదాక వొచ్చిపోబావా .... నీతోని ఓ ముచ్చట మాట్లాడాలే .... " అన్నాడు లోపలికి రావాలని –

"ఉరుకుపోయి యిప్పుడే వస్తున్న .... యింటిదాక పోయొస్త !" అని తప్పించుకుందామనుకున్నాడు,

"యేహే....పోదువుగా! నేన్ గూడ వొస్తనుగదా! నేన్ ఈడినే ఉంటనా యేంది?" అని మొగిలయ్య మొహమాటంలో పెట్టాడు.

డబ్బులు లేవని అయిలయ్య చేతులు పిసుక్కుంటూ వెనక ముందూ అవుతూ

"యింటికాడ జెరపనుంది— రికి పోయి ఉరికొస్తనుండు" అన్నాడు.

"నాకు దెల్వని పని నీకేం వుంటది బావా? ఆ పనేందో శెప్పు — యెవలితోనైన చేయిస్త, నువ్ యింటికి పోతే బయటకు వు ఆసంగతి నాకు దెల్సు...యింత కల్లుబొట్టు తాగిపోదువు రా!" అని పిలిచాడు మొగిలయ్య—

భుజంమీది తువ్వాలు తీసి చేతిలో పట్టుకొని లోపలికి రావడానికి సంశయిస్తున్న అయిలయ్యను సూసి ఓ ముసలామె.

"రారాదు బిడ్డా! గంత పేమతోటి పిలుస్తున్నప్పుడు బుక్కెడు తాగిపోరాదు—బంగారమా? భాగ్యమా? వుత్త నీళ్ళు—మందునీళ్ళు జెర పెయ్యి సల్లవడ్తది. గంతె....రా! పిలుస్తున్నప్పుడు బుక్కెడంత తాగిపో—అన్నం మీద ఆశీర్వ (గర్వం) పడొద్దు బిడ్డా...." అని మొగిలయ్యకు మద్దతు నిచ్చింది.

ఈలోపుగా మొగిలయ్య కూర్చున్న వద్దనుంచి లేచి గుడిశె ముందుకు వచ్చి అయిలయ్య చెయ్యి పట్టుకున్నాడు రమ్మని.

ఇగ తప్పదు అనుకుని పోవడానికి నిశ్చయించుకుని

"వస్తున్నగదా బావ, శెయ్యి యిడువు—పో...." అని మొగిలయ్య వెనక నడిచాడు.

కల్లుదుకాణంలో రాయిమీది ప్రక్క ప్రక్కన కూర్చున్నారు.—మొగిలయ్య కల్లు తెచ్చిఇచ్చే పిల్లవాణ్ని పిలిచి మరో ముంత కల్లు తీసుకురమ్మన్నాడు. పిల్లవాడు వెళ్ళిపోయాడు.

అయిలయ్య తువ్వాలుతో మొఖం తుడుచుకుని తొడమీద వేసుకుని ఓనిట్టూర్పు విడిచాడు.

ఈలోపుగానే కల్లుకుర్రాడు పరుగు పరుగున కల్లు ముంత తీసుకొచ్చి మొగిలయ్యకిచ్చాడు. మొగిలయ్య ఆ ముంతను అయిలయ్యకు అందిస్తూ

## గుండెల్లో దివ్వెలు

దీపావళికి మామా
దిగబడ బోతాడంటా!
దర్మారం పట్టుసీరా
దాసిపెట్టి వుండాడంట!

దాసిపెట్టి వొక్కసీరా
దోసేద్దాం నన్నునుకుండే
దొంగల్లో దొర నువ్వేరా
దొర వయిసు తేరకొస్తుందా?

నూటొక్క నోంవులునోసీ
నువ్వేదిక్కని మొక్కుకుంటే
గంవ రమ్మతల్లేంవో
గంవణించె నామణుసూ!

కంటి ముందు కాకరపూలూ
ఇంటి నిండా కోటి వ్వెలూ
మణుసులోని మతాబూలూ
ఎలిగించి యేడిక జూడా
ఎగిరొస్తుండాడు మామా!

కాక రొత్తులూ మతాబూలూ
కలిపి ఎలుగు ఎదజిమ్ముతుంటే
దర్మారం పట్టుసీరా
దగ దగా మెరుస్తొంటే
కన్నుల్లో కన్నులు కలిసీ
వలపు వాన కురిపిస్తొంటే
గుండెల్లో కోటిదివ్వెలా
దీపావళి కాదా మాకు!

పులికంటి కృష్ణారెడ్డి

"యేవూరికి పోయినవ్ బావా?" అని అడిగాడు,

"అద్రాసుపల్లె అక్కదగ్గరికి పోయిన"

"అంత మంచి సంగతేనా?"

"ఆం.... అంత మంచి సంగతే—గదే మంచి, గదే శెడ్డ...." నిరాశతో చెప్పాడు అయిలయ్య.

"మీబావ ఎట్లున్నడు? అట్లనే తాగుతున్నడా సోయిల లేకుంట?" అని అడిగాడు మొగిలి.

"బావ కలువలేదు మొగిలయ్య బావా— పుత్తెమంత సేపు వున్న ఆడ....జెరన్ని పైసలవసరముండి అక్కను అడగనీకి బోయిన— "నాదగ్గర యెక్కడివి తమ్మీ" అని సంసారం సంగతంత చెప్పింది. జెరసేపుయిని యివతలకొచ్చిన" అని చెప్పాడు అయిలయ్య.

"తాగు.... ఆకల్లు బొట్టు తాగు—కడుపుల సల్లవడ్తది....చాల దూరం నడిశిపోయి నడిశొచ్చినట్టుంది." అని మొగిలయ్య తన కల్లు ముంతను నోటికి పెట్టి నాలుగు బుక్కలు త్రాగి అం.... అన్నాడు సేద తీరినట్టు. మొగిలయ్య కూడా త్రాగి కల్లు ముంత క్రింద పెట్టి చేతితో మూతి తుడుచుకుంటూ....

"క్రిష్ణారెడ్డి పశేలుకు యిచ్చే పైసల కోసమే పోయినవా?" అని అడిగాడు.

"అవును"

"ఎన్ని పైసలియ్యాలే?"

"ఐదునూర్లు ఇయ్యాలే"

"మొత్తం ఒకేసారి కట్టలే నంటనా? లేక వాయిదాల మీదనా?"

"మొత్తం ఒకశేసారి కట్టుమన్నాడు— గౌండ్ల బాలయ్య జమానత్ వున్నడు...."

"అవును తెలుసు-కతంతా దెలిసింది-"

".... .... .... ...."

"మరి పైసలు అందినయా?...."

"యేడ అందినయ్? యేడ పుడ్తలేవు యెవర్ని అడిగినా యెల్లెటట్టు లేవు అంటుండ్రు ....యెట్లునన్న జేసి వారంరోజులల్ల కట్టెయ్యాలే ఆ అప్పు...." అన్నాడు అయిలయ్య.

"ఆం....యిస్తె వాయ్‌తియ్ మెల్లెగ-యిప్పుడేం తప్పిపోయిందని ఉరుకులాడుతున్నవ్? నువ్ జెర సబర్ జేసి ఆలోచించు....పశేలు ఉరుకులాడుమిన్నట్టు ఉరుకులాడుతవా? అల్లు గట్ల నేఅంటరు-యెల్లిననాడు-యిద్దువుతియ్.... .... .... అప్పు ఇచ్చిన నాడు పశేలు అడుగంగనే యిచ్చిండా? మన ఊర్లల్లి ఏ పశేలైనా అడుగంగనే అప్పు యిస్తే యిటున్న సూర్యుడు అట పొడుస్తడు-మిత్తి పట్టుకోని అస్సలు ఇచ్చే బాపతుగాళ్ళు వీళ్ళు-వీళ్ళ సంగతి నాకు తెల్వదా? పారిగోస పెట్టేటోళ్లు వీళ్ళు....అప్పు ఎట్ల ఇచ్చిండో. అట్లనే తీర్పుతువా యేతియ్... నువ్ మనసు 'రంజి' జేసుకోకు, నిమ్మళంగ వుండు–యెల్లిన నాడు యిస్తె వాయిదె తియ్"

మొగిలయ్య నిషాలో మాట్లాడినా ఆ విషయం మాత్రం నిజమేననిపించింది అయిలయ్యకు-కాని "పదిమందిల వారం రోజులల్ల అప్పు గడ్తననీ చెప్పి, యిప్పుడు యెల్లిన నాడు యిస్తనంటే సూసినోల్లు ఏమను కుంటరు?" అన్న అనుమానం కలిగి.

"పైసగల్లోని పని, యెద్దుగల్లోని యవసం అన్నట్టు—మనమాట యెవరింటరు మొగిలయ్య

బావ-మనం ఇయ్యాల ఇ స్తనని రేపి స్తెసే మాట 'పాబంది' తేని ముండా కొడుకని, ధోకా బాజోడని నలుగురు నాలుగు దీర్ల అంటరు-అదే పశేలోడు ఇయ్యాల్ల ఇస్తానన్న పైసలు పది దినాలకు ఇచ్చినా పైసలు అందక ఇయ్యలేదంటె అయ్యా నీపుణ్యమని కాళ్ళు మొక్కి తీసుకుంటం—యిగ గింఢ్ల నే కనుక్కోనువ్ మనకు, పశేలోంల్లకు యెంత ఫరక్ వుందో?" అని అన్నాడు.

"వుంటది బావా-వుండదంటలేను! ఫరక్ లేకుంటే మనం ఈ కల్లు దుకాంల్ల ఎందుకు కూసుంటం? కాలుమీద కాలేసుకుని శిగరెట్ తాగుకుంట రమ్మో, గిమ్మె బంగ్లల కూసోని తాగుకుంట కూసుందుము....యిప్పుడు మన దగ్గర పైసల్ లేవు-ఏదైనా వస్తువు గిరవి పెట్టి తీసుకొచ్చేతందుకు ఏమి లేదు....అసుంటప్పుడు ఏం జేస్తం? సస్తమా? సస్తే పైసలొస్తయా? పైసలు పుట్టేదాక నాలుగు ఘడియలు ఓపిక పట్టాలే పశేలు....యిన్నిరోజులు కష్టం జేపిచ్చుకోలేదా? నువ్వు కష్టం జెయ్యనిదే పశేలు పెద్దగయ్యిండా? నువ్ పండియ్యనిదే పంట యింటికి పోయిందా? బంగ్ల మీద బంగ్ల పశేలు ఎట్ల కట్టిండు?....నువ్ చెట్లు నరికి, బండలు పీకి పొలం జెయ్యనిదే అంత పొలం అయ్యిందా? ఐదు పదియెకరాలు పోయి ఇరవై, ముప్పైయెకరాల పొలం ఎట్లయింది? నువ్వనొచ్చు చేపిచ్చుకున్నందుకు జీతం కట్టిచ్చిండు గదా అని—అదెంత జీతం తీన్ దమ్మిడి జీతం-తింషి తింపి కొడితే మూడు పూటలు తాగొచ్చు ఆ నెల జీతం—ఆ జీతం ఆడుగంగ అడుగంగ కాళ్ళు, ఏళ్ళు మొక్కంగ యెటికిందికి ఇచ్చినట్టు ఇస్తడు-అదీ శిన్న బుడ్డితోటి కొలుస్తకు—అంల్ల 'నాగులు' (వడ్డీ) పట్టుకుంటడు-య్యింటికి దీసుకపోయి జూస్తే చాలు' దబ్బు, వొడిపిలి వుంటది-గసుంటి గీపశేంల్లకు అప్పు జీతం లకేలి య్యెల్లంగనే కట్టుమంటే యెడికేలి గడ్తరు?" అని ఎదురు ప్రశ్న వేశాడు మొగిలయ్య-

మొగిలయ్య అన్నదాంట్లో చాలా నిజం కనిపించింది—మొగిలయ్య అన్నట్టుగ 'సేన్ జెయ్యకుంటే పశేలు ఎట్ల పెద్దగయిండు, నేనే జీతంల కుదిరినప్పుడు పశేలు పదెనిమిదెకరాల పొలం వుండే ఇప్పుడు ఇరవై, ముప్పై ఎకరాల పొలమయింది. నల్బైయభై ఎకరాల చెల్క అయింది. ట్రాక్టర్ వొచ్చింది. బాయ్ల బోరింగు ఏపిచ్చిండు. కుంటల వొండు తీసి పొలంల కిస్తిమి-కుంటల నీళ్ళు నీరుదోని లెక్క రోజు తూముయిప్పి నీళ్ళు పార చెడ్తిమి చేసుకు పొలంపక్క పాశాదిని యింత యింత ఆయింత లేకుంట జేస్తిమి - యిటు పక్క, ఆటుపక్క బంజరుంటే దాన్ని పొలంలకు కలిపి వరిపొలం జేస్తిమి — పశేలు బంగ్ల కట్టితే బండిగడ్తి, రాళ్ళుమోస్తి, ఇటుక కాలిస్తి, మన్ను కలిపితిని సిమెంట్ల మర్లాడిని - తాను యిన్ని జేసినా మర్లి జూస్తే బువ్వకు లేదు — పశేలు కోటికి పడగెత్తుతుండు'....అని అయిలయ్య మనసులో అనుకోని ముంత పైకెత్తి కల్లు రెండు గుటకలు తాగాడు.

మొగిలయ్య కూడ ముంత పైకెత్తి మొత్తం గట గటా తాగేసి ముంత కింద పెడుతూ త్రేన్చి....

"సప్పుడు జెయ్యవేందిఅయిలయ్య బావా" అని అడిగాడు.

"నువన్న ముచ్చట మంచిదే- కాదంలేను. నాకు దెలుసు, ఆ పరమాత్ముడు వుంటె ఆ పరమాత్మునికి దెలుసు, కింద భూతల్లి తెలుసు నేను పడ్డ కష్టం — యిగ కష్టపడ్డనో, సుఖ పడ్డనో యిప్పుడెందుకుగని.... పశేల పైసలు పశేలుకు ఇయ్యాలేఎట్లనైన జేశి" అన్నాడు అయిలయ్య.

"యియ్యి బావా! యియ్యక యెగగొట్టమంటలేను - నీకు యెల్లినప్పుడే యియ్యిమంటున్న....సరే, అది పోనిగాని యేది నన్ను అడిగి సూసినవా మరి?"

"చెప్పితి కదా అడిగినోళ్ళు అందరు లేవన్నరని రేపు పట్నంబోయి మాశిన్నమ్మ కొడుకు కొమరయ్యను అడుగుదామనుకుంటున్న....

"ముందు ఆయింత కల్లు బొట్టె తాగెయ్యి బావా" మాటలు ముద్దగా వొస్తున్నాయి మత్తులోకి జారిపోయడు మొగిలయ్య-అయినా తన ఏం మాట్లాడుతున్నది స్పష్టంగా తెలుస్తూనే వుంది.

అయిలయ్యకు అప్పుడప్పుడే నిషా ప్రారంభమయింది - కల్లు ముంతలో మిగిలిన కల్లు తాగేసాడు.

"యింకో ముంత కల్లు తెప్పియ్యాల్నా బావా? "అని అడిగాడు మొగిలయ్య

"వొద్దు బావా నీకు దండం బెడత-సాలు" ప్రాధేయ పడ్డాడు.

"యింకొక్కటే బావా!"

"వొద్దు బావా నీకాల్మొక్త సాలు" అని మొగిలయ్య గెడ్డంపట్టుకున్నాడు అయిలయ్య.

"ఒక్క ముంతకే సాలంటే నీవేం కల్లుతాగతావు బావా? నేను యిప్పటికి నాలుగు తాగిన యింకా "హోష్"ల వున్న...." అన్నాడు.

"చాలా రోజులయింది బావా తాగక, నెత్తి పట్టినట్టయితూంది వొద్దు."

"ఒకపని చేద్దాం—ఒక ముంత తెప్పిచ్చుకోని యిద్దరం తాగుదాం. ఒక మాట జెప్త ఇంటవా?"

"ఏమాట?"

"యేమాటైనా యింటావా?" తడబడినట్టుగా వున్నాయి మాటలు.

"ఏందో జెప్పు!"

"నువ్వు రేపు పట్నం బోకు - పరేశాన్‌గాకు, పైసకాడ సుట్టమైనా, పక్కమైనా ఒక తీర్గనే వుంటరు—మంచి సుట్టం పైసకాడ శేదయితరు సగ్గరున్నోల్లు దూరమైతరు. అందుకనే రేపు పట్నం బోకు...."

"మరియేమి జెయ్యమంటావ్?"

"జెప్తను యినూ...."

"చెప్పుమరి"

"రేపు బట్టి ఫైర్ వున్నదట—తోపులు ఏరుకొచ్చేందుకు పోదాం-రెండు మూడు రోజులల్ల నీకు కండ్లు మూసుకుని ఐదారు నూర్ల పైసవొస్తది—నువ్వువాని పీని కాళ్ళు, కడుపులు మొక్కడం దండగ-పోయిన వారం నేను రెండు రోజులుపోతే ఇన్నూరు రూపాయలొచ్చినయ్"

బట్టిఫైర్ అనగానే అయిలయ్య గుండెల్లో బాంబు బ్రద్దలయింది. మెదడులో శతఘ్నుల చప్పుడు భయంకరంగా వినిపించింది. మిషన్ గన్ గుళ్ళ చప్పుడు గుండెను చీల్చినట్టనిపించింది. గొంతులో తుపాకీ గుండు పడ్డట్టు అయింది, రెండు నెలల క్రితం బట్టిఫైర్‌లో సీసం, ఇత్తడి, రాగి ముక్కలు ఏరుక రావడానికి పోయి ప్రాణాన్ని కోల్పోయిన సైదులు శవం కళ్ళముందు కదలాడింది—సైదులు అవ్వ ఏడ్పు తాను ఇంకా మరిచి పోలేదు-అలాంటి పనికి వెళ్ళడమా?....అని పరిపరి విధాలా ఆలోచిస్తూ వుండగా

"ఇగో శెనిగెలు" అన్న మాటలు వినిపించాయి.

"పానానికి ధోకా అని ఫికరు జేస్తున్నవా? యెవడో శాతగాని దద్దమ్మ పోయి సస్తే మనం గూడా సస్తమనకుంటున్నవా? యిడ అట్ల సస్తే శాగనే వుండే-యీపాటికి మనసుట్టుపట్ల ఊర్లల్ల సగం మంది సచ్చేటోల్లు — యేదో ఆని ఆవుసుమూడి సైదులుగాడు సచ్చిండు-వాడు సచ్చిండని అందరూ అట్లనే అట్లనే సస్తరా? బట్టిఫైర్ కాడికిపోయి రాగి, ఇత్తడి తునకలు యేరుకొచ్చి అమ్మ అంతాయపల్లె తమ్మయ్య ఎట్ల సంపాయించాండో నీకు తెలుసుగద? నీకు యెరుక లేనిది ఏముంది? మన ఊర్లె కలి రోజు ఎంతమంది పోతున్నరే సూస్తవుగదా? దాని మీద ఎంతమంది బతుకుతున్నరో నీకు తెలుసుగదా? .... నేనొక 'తావు' సూసిన ఆడికేలి అయితే ఎక్కువ తునకలు యేరుకొచ్చుకోవచ్చు ఏం ధోకా వుండది ఆడ ....?" అని వివరించి చెప్పాడు.

అయిలయ్య ఆలోచించాడు. నిజమే మొగిలయ్య చెప్పింది సత్యమే....'రోజూ ఊర్లెనుంచి ఎంత మంది పోతలేరు?' రోజుకు ముప్పై, నలభై రూపాయలు తెచ్చుకునే వారు చాలా మంది వున్నారు.

"ఏమంటావ్ బావా పోదామా!" అని అడిగాడు.

అయిలయ్య రెండు క్షణాలు నిరుత్తరుడై "ఎందుకో బావ. నా మన సొప్పలేదు వస్తందుకు!" అన్నాడు.

"మనసెందుకు కొప్పతలేదు బావా? ఊరంత ఎగబడిపోయి ఏరుకొచ్చుకుంటుంటే, పొరుగూర్ల పొంటివచ్చి మనుషులు గుట్టలల్ల నిండిపోతే నువ్ బయపడితే ఎట్ల? పావుకు భయపడితే ఎట్ల బతుకుతం ఈదునియల-పొద్దు

గాల గుడిశెల కేలితేశి పొద్మికి గుడిశెకు పొయే దాక మనిసికి భరోసలేదు - తాగుకుంట, తాగుకుంట సచ్చినోళ్ళు ఎంతమందిలేరు. కేశ పురంలో నిరుడు పనోడు పన్నట్టుగానే సచ్చి పొయే సాకలోడు. అవును చెప్పి పోతాది బావా? బయ్యపడితే ఏ పనిగాదు."

అయిలయ్య మాట్లాడలేదు - అయిలయ్య మనసు అంగీకరించడంలేదు, అవసరం మాత్రం ఒప్పు కోవాలని అంటుంది - సందిగ్ధంలో పడి పోయాడు — దీర్ఘంగా ఆలోచిస్తూన్నాడు...

"సరే, నీయిష్టం అంటేనే పోదాం — బలిమి లేదు - రానంటే రెట్టపట్టి గుంజుక పోతానా? కాదు, పోదు అంటే కర్త నై? కష్టాలు దీరు తన్నవని నాకు తోశింది జెప్పిన, నేను జేస్తున్న పనే జెప్పిన....వొస్తే నీయిష్టం. కుషీమాట-బలవంతం లేదు...." అని మొగి లయ్య కల్లు పూర్తి చేశాడు.

"లేద్దామా యిగ? అని లేచి బయట కొచ్చాడు.

అయిలయ్య "పోదాం పా..." అంటూ అను సరించాడు.

మొగిలయ్య జేబులో నుంచి ఐదు రూపా యల కాగితం తీసి అయిలయ్యకు యిస్తూ....

"తిండికేమైనా తక్లీఫ్ అయితుండొచ్చు.... యీ పైసలు వుంచుకో, మల్లా నాకు యిద్దువు ....పోరలకు ఉపాసం వుంచకు" అన్నాడు.

అయిలయ్య క్షణం పాటు తకబడి తీసు కున్నాడు....కృతజ్ఞతా పూర్వకంగా మొగి లయ్య కళ్ళలోకి చూస్తూ నవ్వాడు....

"రేపు పోతాను గుట్టలకు వొచ్చేదుంటే గుడిశె హోటల్ కాడికిరా! ఆడేవుంట జెర్ర సేపు" అన్నాడు మొగిలయ్య.

అయిలయ్య ఏ సమాధానం ఇయ్యక ముందే మొగిలయ్య

" యిగ నేను పోతున్న " అని కదిలి పోలుతూ, తూలుతు ఇంటివైపు బయలు దేరాడు.

అయిలయ్య పిల్లి బాట వెంట గుడిశె దారిపట్టాడు.

మెదడు నిండా మొగిలయ్య మాటలు, సూచనలు, భవిష్యత్, కర్తవ్యం, కుటుంబం బువ్వకోసం పాకులాట. పిల్లల పరిస్థితి నిండి పోయింది — తెగిపోని, అంచులు చేరని ఆలో చనలు - ఒకదానికి యింకో దానికి పొంతన లేని ఆలోచనతో అయిలయ్య గుడిసెకు చేరాడు.

గుడిసెలో భార్య యాదమ్మ దీపం బుడ్డి ముట్టిస్తూ వుంది - చినోడు చిలకయ్య ఏడుస్తూ వున్నాడు - పెద్దపిల్ల పెంటమ్మ వాకిట్లో కుండలు కడుగుతూ వుంది - నడపి వాడు ఇంట్లో లేడు - గుడిసె పక్కన కొట్టం లో బక్కెద్దులు గడ్డి కొరుకుతున్న చప్పుడు వినిపిస్తూ వుంది - కొట్టం ప్రక్కన విరిగి పోయిన బండి సామాగ్రి వెక్కిరిస్తూంది. పిల్లి గుడిసె మీది నుంచి దూకింది. వాకిట్లో రా గారంగా కుక్కతోక ఆడిస్తూ కూర్చుంది,

అయిలయ్య గుడిశె అరుగుమీద కూర్చొని చిలకయ్యను పిలిచాడు — వాడు ఏడుస్తూ తండ్రి దగ్గరకు వచ్చాడు .... కళ్ళు నలుపు కుంటూ వడిలో కూర్చున్నాడు—

యాదమ్మ గుడిశెలో నుంచి బయటకు వొస్తూ,

"బువ్వ గావాల్నంట అడికి బువ్వ! యిప్పుడు నేడికేలితెత్తు.... పొద్దుగాలనే జెరన్నిబియ్యం దలుదెచ్చి ఉడుకబెట్టి — తలా ఒక బుక్క పెడితే....పగటేలనే కుండలో ఊడ్చిపెట్టిందంట .. గంటవ్వ గూడా బుక్కెడన్ని తిన్నదంట .... యిప్పుడు బువ్వకావాల్నంటే యేడికెలి తెత్తును?" అన్నది.

"యీ పూటకు బియ్యంలేవానే?" అని అడిగాడు.

"శారడంత నూకపరంవుంది - గవేమి యితయి ఇప్పటికి?"

"మరి ఎట్ల?"

"ఎట్లాంటే నేనేం జేతు?"

"పోరలు ఉపాసం వంటరా?"

"పొద్దుగాలనే బుదలుదెస్తి కాళ్ళు గడు లు మొక్కి - మరియిప్పుడు నేను సావబో నా?"

అయిలయ్య రెండు క్షణాలు ఆలోచించి

"యిగవటు - బియ్యం తీసుకొచ్చి వొండు" అని ఐదురూపాయల కాగితం చేతికిచ్చాడు.

యాదమ్మ ఐదురూపాయల కాగితం అందుకుని

"పోయినపని ఏమయింది!" అని అడిగింది.

చిలకయ్య ఏడుస్తూనే వున్నాడు.

"ఏమయింది, ఏడ్సినట్టే అయింది. మన అక్కరకు ఆళ్ళు పైసలు నడుముకు కట్టుకొని వొస్తుంటారు! పొంగనే మూట యిప్పి ఇచ్చేం దుకు? మన సంసారం యెట్లవో గాళ్ళ సంసా రం గూడా గంతనే .... తిండికి లేక బట్టకు లేక ఆళ్ళు తల్లడిల్లుతున్నరంట ...." విసుగ్గా, చిరాకు పడుతూ అన్నాడు.

యాదమ్మ పరిస్థితి అర్థంచేసుకుని

"ఊఁ...." అంటూ దీర్ఘంగా శ్వాసవదలి అక్కడినుంచి కోమటి యింటికి బయలుదేరింది.

అయిలయ్య ఏడుస్తున్న కొడుకును సము దాయించాడు. కాని ఏడ్పుమానలేదు. ...."బువ్వ! బువ్వా!" అంటూ రాగాలు దీస్తే, పెద్దమ్మాయి పెంటమ్మను పిలిచి ఎత్తుకుతిప్ప మని ఇచ్చాడు,

యాదమ్మ బియ్యం తెచ్చి వంట జేసి—పిల్ల లకు పెట్టి అయిలయ్యను లేపింది—యిద్దరు గంజి పోసుకుని కొంత కొంత తిన్నారు— యాదమ్మ చిలకయ్యను ప్రక్కల వేసుకుని పడుకుంది—అయిలయ్య గడప వద్ద గొంగడిలో పడుకున్నాడేగాని కోడి కూసేంతవరకు కునుకు లేదు-ఆలోచిస్తూ—ఆలోచిస్తూ గడిపాడు— చివరికి బువ్వకోసమైనాబట్టి ఫైర్ వద్దకుపోయి ఇత్తడి, ఇనుప ముక్కలు యేరుక రావా లని నిర్ణయించుకున్నాడు—

.... .... ....

తెల్లవారింద.

యాదమ్మ తన పనిలో తాను నిమగ్న మయింది—పెంటమ్మ తల్లికి సహాయపడు తున్నది-నడిపికొడుకు నారాయణ పొద్దున్నె పశువుల వద్దకు వెళ్ళిపోయాడు.

అయిలయ్య చిన్నకొడుకు చిలకయ్యను తీసుకొని బావుల పొంటిపోయి ఇంత "ముల్లోట కూర" తెంపు కొద్దామని బయలుదేరారు.

వరిచేను వొరం మీద నడుస్తున్నారు. కొడుకు చిన్న చిన్న అడుగులతో ముందుకు నడుస్తుంటే జారి పడిపోకుండా జాగ్రత్తగా చూసూ నడుస్తున్నాడు తండ్రి.

త్రోవలో బావి వద్ద పంపు నీళ్ళకు మొఖాలు కడుక్కుని పానాది పొంటి పొన్న గంటకూర, ముల్లోట కూర తెంపటానికి పోతుంటె చిలకయ్యకు "జింగన్న "కనిపిం చింది-దాన్ని పట్టియ్యమని పట్టు పట్టాడు తండ్రిని-అయిలయ్య జింగన్న పురుగును ఒడు పుగా పట్టి ఓ ఆకు తెంపి ఆకును డొప్పలో వేసి ఇచ్చాడు.

జింగన్న మెరుస్తూ వుంది-చూడ్డానికి చాలా బాగుంది-అది డొప్పలో అటు, ఇటు కదులు తుంటే చిలకయ్యకు పట్టరాని సంతోషం కలిగింది. అది ఎదిగిపోకుండా జాగ్రతగా పట్టు కున్నాడు-

అయిలయ్య ఆకుకూర తెంపేసరికి చిలకయ్య కడుపులో ఆకలి కేకవేసింది-వెంటనే "అయ్యా! బువ్వ!" అన్నాడు.

ధోవతిలో ఆకుకూర మూటకట్టుకుని చెక్కు కున్నాడు—అయిలయ్య పానాది వెంట నడుస్తూ వుంటే పరికి పండ్లు కనిపించినయ్- కొన్ని తెంపి చిలకయ్య కిచ్చాడు-ఇంకాస్త ముందుకు నడిచి చూస్తే ఫిరంగి పండ్లు కనిపిస్తే అవి యిన్ని తెంపి యిచ్చాడు - ఆ తరువాత, పుల్చేరిపండ్లు, బుడ్డగోశి పండ్లు తెంపిఇచ్చాడు- వాటితో ఆకలితీర లేదు చిలకయ్యకు-

ఇద్దరూ ఇంటి మొఖం పట్టారు-ఇంటి వద్ద యాదమ్మ అన్నం వండింది-ఏ కూర వొండాలని తికమక పడుతుండగా అయిలయ్య ధోవతి కొంగులోనుంచి ముల్లోటకూర కుమ్మరిచ్చాడు. యాదమ్మ త్వరగా ఆకు పరి కూర వండింది.

అయిలయ్యతోపాటు చిలకయ్య తిన్నాడు. పెంటమ్మ, యాదమ్మ తరువాత తిని, నారా యణకు 'సద్ది' గట్టుకొని కూలికి బయలు దేరారు.

చిలకయ్యను పక్కింటి పిల్లల దగ్గర ఆడు కొమని చెప్పి భగోనె బస్తా బుజాన వేసుకుని అయిలయ్య గుడిసె హోటల్ వద్ద కొచ్చాడు వేపచెట్టు నీడలో చాలా మంద కూర్చొని కబుర్లు చెప్పుకొంటున్నారు.

గుట్టల వైపు వెళ్ళబోతున్న మొగిలయ్య, అయిలయ్యను చూసి ఆగాడు.

కాకుర్ కు చెందిన రెండవ బెటాలియన్

శిక్షణా సైనికులు అంతాయపల్లి గుట్టల మీద వాహనాలు, మందు గుండు, యుద్ధ పరికరాలు సరకు సరంజామాతో గత రాత్రి వచ్చి బస చేసారు - దూరంగా సెంట్రీ ఎర్రంగుట్ట ఎగరేసి అక్కడ కూర్చున్నాడు - రెండు వైపులా సెంట్రీ వుంది.

అంతాయపల్లి అడ్డగుట్ట మీద ఫిరంగులను, ఆధునిక యుద్ధ సామాగ్రిని, తోపు బండ్లను 'పొజిషన్‌లో' పెట్టుకొని వున్నారు.

కమాండర్ ఓసారి దృష్టి సారించి, టైం చూసి "ఫైర్" అనగానే ఫిరంగుల తోపు బళ్ళు, ఫెళ, ఫెళమని భయంకరమైన శబ్దం చేస్తూ ఘర్జించాయి - ముడు నిమిషాల పాటు గుట్టలు ప్రతి ధ్వనించాయి - తోపు గుండ్లు, ఫిరంగి గుండ్లు దూరంగా వున్న బండ రాళ్ళ ను ఢీకొని చెల్లా చెదురై పడి పోతున్నాయి. అగ్గి పుట్టినట్టుగా వుంది పడిన చోట.

ఆ తరువాత ఫిరంగులు ఆగిపోయాయి. కమాండరు పర్యవేక్షించి మరికొన్ని సూచనలు చేశాడు.

ఈ లోపున సింగిరోని బండ దగ్గర జనం గుమిగూడి, బండల చాటునుంచి పొదల చాటు నుంచి పరుగు పరుగు వచ్చి ఫిరంగులలో నుంచి కాల్చబడిన తోపు గుండ్లలో ఇత్తడి, రాగి, సీసము ముక్కలను ఏరుకోవడానికి ముందుకు వచ్చారు. పొగలు గ్రక్కుతూ, పగిలిపోయిన ముక్కలు చెల్లా చెదురుగా పడ్డ వాటిపై జనం ఆత్రుతతో, క్షణం ఆలస్య మయితే దొరకవేమోనన్నంత తొందర పాటుగా వచ్చారు.

రాగి, ఇత్తడి ముక్కలు కనిపించని వారికి కనిపించాయి-కనిపించనివారు, జింక్, సీసం ముక్కలను ప్రోగుజేసి తెచ్చుకున్న సంచులో వేసుకుంటున్నారు. ఈ విధంగా అరగంటసేపు ఆ ప్రాంతంలో తొక్కిసలాట సాగింది. కొంత మంది కాళ్ళకు ముళ్లుగుచ్చుకున్నాయి. కొంత మంది చేతులకు కంప గీరుకుపోయింది అయినా ఆ యత్నం ఆగలేదు.

అయిలయ్య, మొగిలయ్యలు తమ ప్రత్యేక స్థానం నుంచి బయటకు వచ్చి ముక్కలను ప్రోగు చేసుకున్నారు - అయిలయ్య రాగి ముక్కలు మూడంటే మూడే దొరికాయి. మిగతావి అన్నీ జింక్, ఇనుప ముక్కలే లభించాయి. అవి ఏరుతున్నప్పుడు గుండె వేగంగా కొట్టుకుంది. కంగారుగానే అటు, ఇటు చూస్తూ భయపడుతూ ఏరాడు - మొగిలయ్య గుండె ధైర్యంతో మరికాస్త ముందుకు మైదానంలో వడ్డ రాగి ముక్కలను ఏరుకొచ్చాడు.

ఫిరంగులు కొన్ని ఆకాశంలోకి పేలాయి-జనంతా అంతా దిరిగి తమ తమ రక్షణస్థలాల్లోకి వెళ్లి పోయారు. రక్షణ స్థలాల్లో అందరూ నక్కి, నక్కి కూర్చున్నారు.

కమాండరు బైనాక్యులర్ తో సింగిరోని బండవైపు, సెంట్రివైపు నలుదిశలా పరిశీలించి, "ఫైర్" అన్నాడు.




ఫిరంగి గుళ్ళు ఉరుములు, మెరుపులతో వేగంగా దూసుకుని సింగరోనిబండ గుట్టలకు తాకాయి. దిక్కులు పిక్కటిల్లాయి. చుట్టూ వున్న గ్రామాలలో కూడా ఆ ధ్వని ప్రతిధ్వనించింది. ఆకాశంలో గద్దలు, కాకులు చెల్లా చెదురుగా తిరుగుతున్నాయి. పక్షులు పలుకు లేనుండా పరుగుతీస్తున్నాయి. చెట్లల్లో, పొదలల్లో, బండమాటున దాగిన జంతువులు, హడలిపోయి దాక్కున్నాయి.

సింగిరోనిబండ దగ్గర నక్కివున్న జనం మాత్రం ఐదునిముషాల తర్వాత ఫిరంగులు ఆగిపోయాయనే బిల బిలమంటూ పరుగుదీసారు ఆకలిగొన్న మనుషులకు ఆహారం దొరికినట్టు పోటీపడి పరుగెత్తారు—

జడవకుండా, ప్రాణంపై ఆశ లేకుండా పూర్తిగా మైదనంలోకి, గుట్టల అడుగుల వద్దకు పోయిన వారికి ఎక్కువ ముక్కలు దొరికాయి—జడిసి, ప్రాణంపై ఆశతో ముందుకు పోకుండా దగ్గరలో ఏరిన వారికీ తక్కువగా దొరికాయి.

అయిలయ్యకు ఈ సారి తక్కువ ముక్కలు దొరికాయి- "చాల్లే" అనుకొని ఓదగ్గర కూర్చున్నాడు. మొగిలయ్య దూరంగావెళ్లి చాలా ముక్కలు ఏరుకొచ్చాడు- కొన్నిటి లోనే రాగి వున్నప్పటికీ, మిగతాది ఇనుప ముక్కలు—

జనం ఏరుకున్నాక మళ్ళీ ఫైర్ అవుతుందేమోనని నిరీక్షించారు. కాని ఫైరింగ్ జరగ లేదు. కొద్దిసేపు నిరీక్షించి జనం అందరూ ఎవరి ఊరికి వాళ్లు బయలు దేరారు—

అయిలయ్య, మొగిలయ్య మాట్లాడుకుంటూ ఊరికి చేరుకునే సరికి సమయం మూడు గంటలు దాటింది.

దొరికిన వస్తువులను శుభ్రం జేసి, తుడిచి కోమటి అగయ్యకు అమ్మారు. అయిలయ్యకు పదమూడు రూపాయలు వొచ్చాయి. ముప్పై ఆరు రూపాయలు వచ్చాయి మొగిలయ్యకు.

కోమటి ఆగయ్య దొంగతూకం తూచాడని, తక్కువ ధర కట్టిచ్చాడని తిట్టుకుంటూ వీధిలో పడ్డారు—మరో గత్యంతరం లేక అందరూ ఆగయ్య దగ్గరకే వెళ్లారు.

అయిలయ్య ఐదురూపాయలు తీసి మొగిలయ్యకు ఇవ్వబోయాడు. మొగిలయ్య వారించి "రేపు తీసుకుంటలే" అని సర్ది చెప్పాడు.

"ఇయ్యాళ ఫైరింగ్ ఎక్కువ కాలేదు — అందుకనే తక్కువ దొరికినయ్-రేపుగూడరా"

"మంచిది" అని అయిలయ్య గుడిసెకు వచ్చాడు-

సాయంత్రం యాదమ్మ పని నుంచి రాగానే జరిగిన సంగతి చెప్పగానే, వింతగా జూసి ఏడ్చినంతపని చేసింది. కాని పనిలేనికాలంలో ఇంత కన్నా మరో ఆదాయం లెదు. కాబట్టి ఏమీ అనలేక పోయింది.

అయిలయ్య ఇచ్చిన పైసలు కలిపి ఐదు కిలోల బియ్యం, ఉప్పు, మిరపకాయ, చింతపండు, మంచినూనె- కిరసనాయిల్ తీసుకొచ్చింది. "బొమ్మిడిచాపలు" తీసుకొచ్చి కూర చేసింది. ఆ రాత్రి అందరూకడుపునిండా తిన్నారు.

రాత్రి పడుకున్నాక అయిలయ్య చాలా సేపు ఆలోచించాడు. ఆ రోజు తన అనుభవాల్ని సమీక్షించుకున్నాడు-ధైర్యం చిక్కింది. గట్టి నిర్ణయం తీసుకుని గట్టిగా శ్వాస వదిలి యాదమ్మ దగ్గరకు వచ్చి పడుకున్నాడు.

యాదమ్మ చిలకయ్య పడుకున్నాడని నిర్ణయించుకుని అయిలయ్యవైపుకు తిరిగింది. అయిలయ్య చేతుల్లో కరిగిపోయింది.

కోడికూయగానే అయిలయ్యలేచి బక్కెద్దులకు గడ్డేసి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి గాను కుంట వైపు వెళ్ళాడు. తిరిగి గుడిసెకొచ్చేసరికి యాదమ్మ వాకిలి ఊడ్చుతూంది. పెంటమ్మ ఇంకా లేవలేదు. చిలకయ్య చొల్లు కార్చుకుంటూ పడుకున్నాడు. నారాయణ

# ధ్యేయం నా గేయం

నా గీతం భగత్సింగు కాదు
నా గీతం సాండర్స్‌ని పేల్చిన ట్రిగ్గరూ కాదు
జలియన్ వాలా బాగ్‌లో
ఇంగ్లీషు లాఠీల్ని ఎదుర్కొన్న నిస్సహాయ వీపులు కాదు
నిరాయుధంగా తూటాల్ని ఆహ నించిన ఎదుర్రొమ్ములూ కావు
గదర్ వీరుల హింసావాదమూ కాదు—
నా గీతం బానిసల తిరుగుబాటు
హలాలరేపిన ఫ్యూడల్ రక్తనా ళ్లో రక్తంపోటు
ఫాక్టరీల సంకెళ్ళను చిట్లగొట్టే త్రివ్రేటు
నా గీతం భగత్సింగు కాదు
భగత్‌ని కన్న భూమాత గర్ శోకం
శత్రువుల కుతికలకు భగత్ పే న
"ఇంక్విలాబ్" నినాదపు ఉరితె ు నా గీతం
ఉరితాళ్ళు చంపినా చావని జన క్తి నా గీతం
స్వేచ్ఛ కోసం—
ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ ంకెళ్ళను
పటాపంచలు చేస్తున్న సామ్యవ శక్తి నా గీతం
ఆ శక్తినే అజేయమని నమ్మిన గత్
చరమధ్యేయం నా గేయం

జయధీర్ తి ుమలరావు

రాత్రి పశేలు పశువులకొట్టం దగ్గరే పడుకున్నాడు యింకా గుడిసెకు రాలేదు.

సగం పేని పెట్టిన కొబ్బరిపీచు తాడును ముందేసుకున్నాడు అయిలయ్య.

పనంత పూర్తి కాగానే యాదమ్మ అందరికి అన్నం పెట్టింది. అప్పటికే తాను పేనడం పూర్తిచేసి మొఖం, కాళ్ళు, చేతులు/ కడుక్కొని ధోవతితో తుడుచుకుంటూ అయిలయ్య గుడిసె లోపలికి వచ్చాడు.

అయిలయ్య, పెంటమ్మ, యాదయ్య ముగ్గురు కూర్చొని తింటున్నారు. నారాయణ వచ్చాడు.

నారాయణ గోనె పట్టా కొప్పెర పెట్టుకొని కర్రపట్టుకుని పశువుల వద్దకు పోయాడు-పెంటమ్మ, యాదమ్మ కూలికి బయలుదేరారు-కూలికి పోతున్న యాదమ్మను వెనక్కి పిలిచి

"నేన్ గూడా పోయొస్తను–చిలకనికి బువ్వ పెట్టిపో" అన్నాడు అయిలయ్య.

యాదమ్మ ఓ గిన్నెలో అన్నం పెట్టి తొక్కు ప్రక్కవేసి మీదగుడ్డకప్పి 'కురాడు' పై పెట్టింది. యాదమ్మకూలికి పోతూ

"గిన్నెల బువ్వపెట్టి కురాడు మీద పెట్టిన, ుప్ జెర పయిలంగ పోయి పయిలంగరా" ంది అయిలయ్యతో.

"ఆ...." అన్నాడు అయిలయ్య.

అయిలయ్య గుడిసె హోటల్ వద్దకు వచ్చే ిరికి మొగిలయ్య యింకారాలేదు. వేపచెట్టు ంద ముసలివాళ్ళు పొలంనించి 'అంబటికి చ్చిన రైతులు మాట్లాడుకుంటున్నారు. డిసె హోటల్ లోపలికిపోయి ఓ'టీ'తెప్పించు ని త్రాగి గ్లాసు క్రిందపెడుతుండగా మొగి య్య వచ్చాడు. మొగిలయ్యకు కూగా ఓ టీ ప్పించాడు. డబ్బులు అయిలయ్య ఇచ్చాడు. ుగిలయ్య వారించినా వినిపించుకోకుండా చ్చేశాడు.

ఇద్దరు కలిసి సింగిరోని బండవద్దకు చేరారు-ప్పటికి ఫైరింగ్ ఇంకా ప్రారంభంకాలేదు. నం వచ్చారు. తమ తమ అనుకూల స్థలాల్లో ార్చుని మాట్లాడుకుంటున్నారు.

అంతాయపల్లి అడ్డుగుట్టలమీద ఎత్తయిన దేశంలో సెంట్రీ ఎర్రగుడ్డ ఎగరేశాడు.

కొద్దిసేపట్లో సింగిరోనిబండ గుట్టువద్దతోపు ండ్ల వర్షలా పడ్డాయి. వర్షం ఆగిపోయి ట్టుగానే ఆగిపోయింది ఫైరింగ్ రక్షణ ాలనుంచి జనం కప్పల్లా బయటకువచ్చారు. ఎవరికితోచినవైపువారు పరుగెత్తి ముక్కలు ఏరుకోసాగారు దొరికినవాళ్ళకు కావలసినన్ని ముక్కలు దొరికాయి. అయిలయ్య ఈసారి ధైర్యంచేసి మొగిలయ్యతో వెళ్ళాడు, బాగానే దొరికాయి. అన్నీ రాగి ఇత్తడి ముక్కలు దొరకడంతో సంతోషపడ్డాడు.

ఆకాశంలోకి ఫిరంగులు మ్రోగాయి.

జనం అందరూ ఎవరి స్థలాలలోకి వారు పరుగు దీశారు. పరుగుదీస్తూ, దీస్తూ కనిపించిన ముక్కలను సంచుల్లో వేసుకుంటున్నారు. ఐదు నిముషాల వరకు సింగిరోనిబండ వద్ద చప్పుడు లేదు. అంతాయపల్లె అడ్డగుట్ట మీద కమాండర్ సూచనలు ఇస్తున్నాడు.

అడవిలో కుందేళ్లు పొదల మాటున భయపడుతూ నక్కినక్కి కూర్చున్నాయి. ముంగీసలు ముడుచుకుని పడుకున్నాయి- పాములు పుట్టల్లోకి పోయాయి. తోడేళ్ళు, నక్కలు అలిసిపోయాయి - అడవి పంది ఆహారానికి పోలేదు, పక్షులు చెట్ల గుబుర్లో దాగున్నాయి.

సింగిరోని బండ గుట్టపై ఐదు నిముషాలు అతివేగంగా అగ్నిని కురిపిస్తూ, పొగలతో చప్పుడుచేస్తూ తోపుగుండ్లు కురిశాయి— ఈసారి ఎక్కువ గుండ్లు పడ్డాయని ఆశతో ఫైరింగ్ ఆగిపోయిందనుకుని అయిలయ్య, మొగలయ్య ఇంకొంతమంది ముందుకు ఉరికారు—

అంతే....! తోపుగుండ్లు ఘర్జనలా పెళపెళమంటూ గుట్టపై కురిశాయి. ఆ మహా ఉరుములు, మెరుపులలో పెద్దప్రేగు వడిపెట్టినట్టు, గుండెను రెండుగా క్షణంలో చీల్చినట్టు, ఒక్కవేటుకు చేయినరికినట్టు, తొడలో తూటా దూసుకుపోయినట్టు అరచిన అరుపులు కలిసిపోయాయి. ఆరుగురు మరణించారు. అనేకమంది గాయపడ్డారు—

అయిలయ్య గుండెల్లోనుంచి తోపుగుండు పగిలివచ్చినముక్క వేగంగా దూసుకుపోయింది. రక్తం వోడుతూ వుంటే ఓచేత్తో గుండెను పట్టుకుని, మరో చేత్తో గోనె సంచిని బలంగాపట్టుకుని నాలుగు అడుగులు మొగిలయ్యవైపు వేసి క్రింద కుప్పలా కూలిపోయాడు.

మొగిలయ్యచేతిలోవున్న సంచిని దూరంగా విసరి అయిలయ్యవైపు పరుగుదీసాడు.

అడవిలో పిట్టలు అల్లల్లాడుతూ ఒకచెట్టు మీదినుంచి మరో చెట్టుమీదికిపరుగుదీస్తున్నాయి. ఏ చెట్టుపై ఓ క్షణం నిలువడంలేదు. తీతువుపిట్ట ఆదేపనిగా అరుస్తూవుంది.

పొదల్లో దాగిన కుందేళ్లు చెంగు చెంగున గెంతులేస్తూ చెవులు నిక్కబొడిచి ప్రాణభయంతో పరుగుదీస్తున్నాయి.

నక్కలు ఊళలేసాయి.

ఆకాశంలోగద్దలు, కాకులు గిరికీలుకొట్టాయి

ఇక్కడ అయిలయ్య గుడిసెలో కుక్క బువ్వ తినిపోతుంటే చూసి చిలకయ్య ఏడుపు అందుకున్నాడు.